తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 03 ఏప్రిల్ 2025

పేజీలు : 8




Follow :

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా

- సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు
- నాణ్యమైన భోజనాన్ని కస్టమర్లకు అందించాలి
- ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :**
పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్య మంత్రి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు. కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 59 కోట్ల 62 లక్షల రూపాయలను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



**- ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

క్యాంటీన్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లో క్యాంటిన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో క్యాంటీన్ కి వచ్చే ప్రభుత్వ అధికారులు సిబ్బంది, ఇతర కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. క్యాంటీన్ నిర్వహణలో రుచికరమైన భోజనం అందించడంతో పాటు క్వాలిటీ మైంటైన్ చేయడం, పరిసరాలలో శుభ్రంగా ఉంచడం చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. మహిళలు వ్యాపార దృక్పథంతో క్యాంటీన్ నడుపుతూ మంచి లాభాల సంపాదించాలని, అదే సమయంలో నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఏ. ఓ . శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ గారు పూసాల స్మశాన వాటిక అభివృద్ధి చేయండి

- పూసల గ్రామస్తుల ఆవేదన
- కరెంటు తో పాటు మంచినీటి సౌకర్యం రోడ్డు వసతి కల్పించాలని డిమాండ్
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) : జిల్లా కలెక్టర్ చొరవ చూపి మున్సిపల్ పరిధిలోని పూ సాల స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించాలని, కరెంటు తో పాటు నీటి సౌకర్యం, నడవడానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పూసాల గ్రామానికి చెందిన పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పూసల స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోలేదని, ఎన్నో మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూసల గ్రామానికి చెందిన ప్రజలు చనిపోతే స్మశాన వాటికలో కనీసం కరెంటుతోపాటు నీటి సౌకర్యం లేదని, అంతేకాకుండా రోడ్డు కూడా లేదని, పక్కనే ఉన్న చెరువు కట్ట రోడ్డు కూడా అధ్వానంగా తయారై నడవలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. స్మశాన వాటికకు వెళ్లి అంత్యక్రియల అనంతరం స్నానం చేయాలంటే నీటి సౌకర్యం లేక వాటర్ ట్యాంక్ పిలిపించుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని వారు స్పష్టం చేశారు. గ్రామాలలో స్మశాన వాటికలను ఎంత సుందరంగా నిర్మాణం చేసి అన్ని సౌకర్యాలు కల్పించారని, కానీ మున్సిపల్ గా ఏర్పడిన స్మశాన వాటికకు మోక్షం లభించడం లేదని వాపోయారు. పూసాల గ్రామ శివారులో దాదాపు 50 రైస్ మిల్లుల నుండి మున్సిపల్ కు ఆదాయం లక్షలాదిగా వస్తున్న పూ సాల గ్రామ ప్రజలు ఇంటి పన్ను తో

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు

- అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై చర్యలు..
- రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సిటీ పోలీస్ యాక్ట్..
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి..మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని సీపీ పేర్కొన్నారు. మద్యం సేవించి వీధుల్లో..రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు..

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల, విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే



సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్‌సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్‌సెట్‌లో వినియోగించాలో పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2025 నుండి 01-05-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈకాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై



## బీసీల పోరుగర్జనలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్..

గోదావరిఖని, జనంసాక్షి :
దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించిన బీసీల పోరుగర్జనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బీసీ సంఘం నాయకులతో కలిసి లిరామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి

### నివాళులు అర్పించిన గౌడ సంఘం నాయకులు



ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 02, (జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంట కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 315వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కార్తీక్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు అని కొనియాడాడు. ప్రభుత్వం పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి పందిర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కోల నారాయణ గౌడ్, కోశాధికారి పందిర్ల సుధాకర్ గౌడ్, డైరెక్టర్లు పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, గంట ఎల్లయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నర్సగౌడ్, పందిర్ల లింగ గౌడ్, పందిర్ల పర్శరాములు గౌడ్, చింతకింది కిషన్ గౌడ్, గంట రమేష్ గౌడ్, గంట స్వామి గౌడ్, పరికి శ్రీనివాస్ గౌడ్, గంట సతీష్ గౌడ్, గంట దేవ గౌడ్, గంట వెంకటేష్ గౌడ్, ఆకుల అంజా గౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరు గ్యారెంటీలపై సాంస్కృతిక కళాకారుల కళా ప్రదర్శన



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 02,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కళా బృందం ప్రభుత్వం అందించిన ఆరు గ్యారంటిలపై కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఆరు గ్యారంటీలపై ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షల పెంపు, వంట గ్యాస్ సబ్బిడి 500 వరకు అందించడం జరిగిందన్నారు. అర్హులైన రైతులందరికి 2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్లు ఉచిత కరెంటును గృహ జ్యోతి ద్వారా అందిస్తుందన్నారు. మహలక్ష్మి పథకాలపై వివరిస్తూ స్వచ్ఛ ధనం - పచ్చదనం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాణవాయువును అందించే పచ్చని చెట్టు ప్రతి ఒక్కరు వారి ఇంటి ముందర పెంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్ వాడకం ఆరోగ్యానికి హానికరమన్నారు. వానకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛత పాటించి ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్, సిరిసిల్ల జిల్లా టీమ్ లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శ రాములు, వంతడుపుల గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రంలోనే మొదటి స్థానం కామారెడ్డి రోడ్ రవాణా శాఖ

### కమర్షియల్ వాహనదారులు క్రమం తప్పకుండా టెక్స్ లు చెల్లించుకోవాలి

### కామారెడ్డి రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా రోడ్డు రవాణా శాఖ కార్యాలయం వివిధ పన్నుల వసూళ్ళలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ కు 92.4% పూర్తిచేసి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని దక్కించుకుందని కామారెడ్డి రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ పన్నుల రూపంలో గత 2023 - 2024 సంవత్సరం లో 63 కోట్లు వసూలు చేయగా దానికి 16% జోడించి ప్రభుత్వం ఈ సంవత్సరం 73 కోట్ల టార్గెట్ ను విధించిందని అందులో 24 25 సంవత్సరానికి గాను 68 కోట్ల 19 లక్షల రూపాయల పన్నులు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 5.03% ఎక్కువగా పన్నులు వసూలు చేశామన్నారు. ఈ సంవత్సరంలో వసూలు చేసిన వివరాలను ఆయన వివరిస్తూ క్వాటర్ టెక్స్ లో 9 కోట్ల 88 లక్షల 55,000 వసూలు చేశామని, లైఫ్ టాక్స్ లో 38 కోట్ల 34 లక్షల 34 వేల రూపాయలను వసూలు చేయడం జరిగిందన్నారు. ఫీజుల రూపంలో ఏడు కోట్ల 35 లక్షల 47,000, సర్వీస్ చార్జీల రూపంలో రెండు కోట్ల పదారు లక్షల89,000, గ్రీన్ టాక్స్ రూపంలో 79 లక్షల 83000, ఇన్ఫోసిమెంట్ ఆధ్వర్యంలో 9 కోట్ల 63 లక్షల 91 వేల రూపాయలను వసూలు చేయడం జరిగిందన్నారు. వీటన్నిటికీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల సహకారంతో తాము పన్నులను వసూలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ పన్నుల వసుఊళ్ళలో ప్రజాప్రతినిధుల సహకారం సైతం ఉందన్నారు. కమర్షియల్ వాహనాదారులు మూడు నెలలకు ఓసారి చెల్లించే టాక్స్ క్రమం తప్పకుండా చెల్లించేందుకు ప్రజాప్రతినిధుల పాత్ర చాలా ఉందన్నారు. కమర్షియల్ వాహనదారులు తమ వాహనాలను వాడనట్లయితే ఆ సమాచారాన్ని వెంటనే ఆర్టీవో కార్యాలయంలో అందజేయాలని తద్వారా ఆ వాహనానికి ఆ మూడు నెలల పన్ను మినహాయింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే హెల్మెట్ లేని వాహనదారులకు 5000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తద్వారా రోడ్డు ప్రమాదాలలో మరణాలను తగ్గించేందుకే తమ ప్రయత్నమని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. హెల్మెట్ లేకపోతే బండి సీజ్ చేయడం లేదా 5 వేల రూపాయల జరమానా విధించడం జరుగుతుందన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు..

చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ) నుండి (ఎఫ్), 22 (2) (ఏ) అండ్ ( ఎ),22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 (9) ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-04-2025 ఉదయం 6:00 నుండి 01-05- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



## నిరుపేదల కడుపునింపాలనే సన్నబియ్యం పంపిణీ

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**రామడుగు(జనంసాక్షి):**
నిరుపేదల కడుపునింపాలనే సదుద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం రామడుగు మండలంలోని వెదిర గ్రామంలో కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆయన చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం ఎక్కువ శాతం లబ్ధిదారుల నుండి పక్కదారి పడుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల కడుపు నింపాలనే మంచి ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్ట మొదటసారి తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇలాంటి పథకాలను ఎన్నో అమలు చేస్తున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రబుల్ దేశాయి, ఏఎంసీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ప్యాక్స్ చైర్మన్ మురళీకృష్ణ రెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ సత్యం తహసీల్దార్ ఎంపీడీవో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటిన 'సరస్వతి'



**రామడుగు(జనంసాక్షి):**
కరీంనగర్ పట్టణంలో చేంజ్ లర్నింగ్ అకాడమీ మార్చి 31న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటినట్లు పాఠశాల హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రూబిక్ క్యూబ్ సీనియర్స్ విభాగంలో డి.రాము, జూనియర్స్ విభాగంలో టి.సుషాంత్, చెస్ కాంపిటేషన్ సీనియర్స్ విభాగంలో బి.విష్ణుప్రియ, జూనియర్స్ విభాగంలో ఎస్.రిషిత్ ఫస్ట్ ప్రైజ్, నిట్టు వంశీధర్ సెకండ్ ప్రైజ్, శ్లోకాల పోటీలు సీనియర్స్ విభాగంలో గుంటి శ్రీవర్ధన్, జూనియర్స్ విభాగంలో గురుదీప్, పాటల పోటీల్లో పి.అక్షయ, పియానో పోటీలు సీనియర్స్ విభాగంలో దైవాల వశిష్ట్, జూనియర్స్ విభాగంలో కె.గురుదీప్, కంప్యూటర్ అసెంబుల్లో బి.అక్షిత్ ఫస్ట్ప్రైజ్ సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులను స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.

## కలెక్టర్ గారు పూసాల స్మశాన వాటిక అభివృద్ధి చేయండి

పాటు నల్ల బిల్లులు కూడా చెల్లించి మున్సిపల్ కు సహకరిస్తున్నారని తెలిపారు. అసలే ఎండాకాలం కావడంతో స్మశాన వాటిక లో కనీస సౌకర్యాలు లేకపోవడం, గతంలో నిర్మించిన రెండు గదులు కూడా నీటిలో మునిగిపోవడంతో, స్మశాన వాటిక ఉందా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే పూసాల స్మశాన వాటికకు కనీస సౌకర్యాలైన రోడ్డు, నీటి వసతి, కరెంటు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను, రాస్తారోకో చేస్తామని వారు హెచ్చరించారు.

## సన్నపు బియ్యాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి..

### డిఎస్ఓ వసంత లక్ష్మి

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 02,(జనంసాక్షి):**
ప్రభుత్వం నిరుపేదలకు సన్నపు బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని ప్రజలందరు వినియోగించుకోవాలని డిఎస్ఓ వసంత లక్ష్మి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రేషన్ షాపులో బుధవారం లబ్దిదారులకు సన్న బియ్యాన్ని డిఎస్ఓ వసంత లక్ష్మి పంపిణి చేశారు. గతంలో దొడ్డు బియ్యం కొంతమంది తినలేకపోయారని వాటిని కొంతమందికి విక్రయించేవారని అన్నారు. ప్రభుత్వం దృష్టికి వెళ్లగా పేద, మద్యతరగతి వారందరు సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి సన్న



బియ్యాన్ని అందిస్తురన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, డైరెక్టర్ గంట చిన్న లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, నాయకులు చెన్ని బాబు, గుర్రపు రాములు, రాజ్‌కుమార్, శ్రీపాల్‌రెడ్డి, రేషన్ డీలర్ బాబా పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం సరఫరా

- ప్రతీ వ్యక్తికి 6 కిలోల చొప్పున పంపిణీ
- త్వరలో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం
- అవినీతి రహిత పాలన అందిస్తున్నాం

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**ఎలిగేడు,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ఎలిగేడు మండల కేంద్రం దూళికట్ట గ్రామాలల్లో రేషన్ దుకాణలల్లో బుధవారం అదనపు కలెక్టర్ వేణు,ఆర్డీఓ గంగయ్య పెద్దపల్లి ఎమ్మెల్యే రమణారావు లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 55 రేషన్ దుకాణాల ద్వారా డీలర్లు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఇప్పటికే సన్న బియ్యం సరఫరా చేశామని పేర్కొన్నారు. త్వరలో నియోజకవర్గంలో అదనంగా కొత్త రేషన్ షాపులు తీసుకువస్తామని చెప్పారు.గత ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల అదనపు భారాన్ని భరించి ప్రజలకు రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం ఇచ్చే నిర్ణయం దేశంలోనే చారిత్రాత్మకమైన కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఉచిత బస్ ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు పంపిణీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా అన్ని నెరవేరుస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1234 కోట్లు బోనస్ చెల్లిస్తే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 59.62 కోట్లు ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సగర్వంగా చాటి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల రేషన్ కార్డుల జారీ చేయబోతున్నామని ప్రకటించారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు జారీ చేయలేదని విమర్శించారు. గతంలో రూ.3400 ఉన్న ఇసుక ధర ప్రస్తుతం రూ. 1400 కే ఇసుక ఇస్తున్నామని దీంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మంచి చేస్తే అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. మాట తప్పకుండా గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు వేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,దుగ్యాల సంతోష్ రావు, అర్షణపల్లి వెంకటేశ్వర్ రావు, బాల్సని పర్శరాములు, పుల్ల రావు, వామన్ రావు, భూమేష్, బురళ్ల సత్యనారాయణ, నర్వరీ సుధాకర్ రెడ్డి, తిరుపతి గౌడ్, కార్యకర్తలు రేషన్ డీలర్లు, లబ్దిదారులు,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామగ్రామాన నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుదవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పార్టీని విస్తరించేందుకు కోసం ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఈనెల 4న గోదావరిఖనిలోని సరస్వతి శిశు మందిరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇట్టి సమావేశానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, కార్యక్రమాల రాష్ట్ర కమిటీ సభ్యులు ఎరబెల్లి రఘునాథరావు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యకార్యకర్తల సమావేశానికి నాయకులు తరలిరావాలని సజీవరెడ్డి పిలుపునిచ్చారు.



# ఐఎన్‌టీయూసీలో పలువురి చేరికలు

**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 02 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా వకీలుపల్లి గనిలో పని చేస్తున్న కొంత మంది యువ కార్మికులు ఐఎన్‌టీయూసీ యూనియన్ చేరగా వారికి ఆర్జీ-2 డివిజన్ ఉపాధ్యాక్షుడు బీ. శంకర్‌నాయక్ వారికి యూనియన్ కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. మంగళవారం రాత్రి యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీకేపీ కార్మికులు వారికి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకరాగా వాటిని పరిష్కారం కోసం యాజమాన్యంతో మాట్లాడుతానని తెలిపారు. యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సలిగామ మల్లేష్, నాయకులు తోకల సమ్మయ్య, బర్ల రవీందర్, చిలుముల అవినాష్, అశోక్, శీనివాస్, బి. జాన్, జగదీష్, కుమ్మరి విజయ్, జి. అంజయ్య అజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్‌రావు, శ్రీధర్, మారెల్లి వికాస్ రెడ్డి, వినోద్, సురేష్, విశాల్, అభిలాష్, వెంకటేశ్వర్లు, శశి , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోడ పోస్టర్ ఆవిష్కరణ

**రామగుండం, జనంసాక్షి :** రామగుండం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చతీస్‌ఘడ్‌లో ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని కోరుతూ ఈ నెల 8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరగనున్న. ప్రజా ధర్నాకు చెందిన గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఛత్తిస్ ఘడ్ లో ఎంకౌంటర్ల పేరుతో అమాయక ఆదివాసి గిరిజనులను హత్యాగావిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రజా ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రయ్య. మల్లేష్, రమేష్, దేవయ్య, ఆనంద్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.




# సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాం

### ఆర్.జి-3 జి. యం నరేంద్ర సుధాకరరావు

**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 02 (జనంసాక్షి) :** సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించామని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకుగాను బుధవారం ఓసిపి-1 ఉపరితల గనిలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికిగాను 104 శాతంతో 65.11లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడంలో భాగంగా ఓసిపి-1 ఉపరితల గనికి నిర్దేశించిన 35 లక్షల టన్నుల లక్ష్యానికిగాను 35.01 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సమిష్టి కృషితో సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థకు అద్భుతమైన నాయకత్వం అందించడమే కాకుండా, క్షేత్రస్థాయి పర్యటనలతో ఉద్యోగులందరిలో చైతన్యం కలిగిస్తూ, ప్రోత్సాహాన్ని నింపుతూ చక్కని మార్గదర్శకత్వం అందిస్తున్న సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్‌కి, ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్న డైరెక్టర్ (ఇఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్స్ అండ్ పా) కొప్పుల వెంకటేశ్వర్లులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంస్థలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు, కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ లక్ష్య సాధనలో ఎప్పటికప్పుడూ తగిన సహాయ సహకారాలను అందిస్తున్న తెలం గాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి ఎల్.వినాయక్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయభాస్కర్, ఇంచార్జ్ మేనేజర్ కోటయ్య, పిట్ సెక్రటరీలు డి.తిరుపతిరావు, వెంకటస్వామి, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ, ఎస్ఐ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు, అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్సై రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- కోటి 50 లక్షలతో సెంట్రల్ లైటింగ్
- రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ను మరింత అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం టీ యు ఎఫ్ ఐ డి సి నిధులు కోటి 50 లక్షలతో పూసల రోడ్డు నుండి గ్రామం వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం తో పాటు నూతన రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే సుల్తానాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని త్వరలో 9 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా చెరువును అభివృద్ధి చేస్తామని విజయ రమణారావు హామీ ఇచ్చారు.అంతేకాకుండా కాల్వ శ్రీరాంపూర్ రోడ్డు పనులు వేగంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కే డి సి సి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బయ గౌడ్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, బిరుదు కృష్ణ, వేగోళం శంకర్ గౌడ్, అమీరిశెట్టి రాజలింగం తిరుపతి, ఏరుకొండ తిరుపతి, మూల సత్యం, చిలుక రాజేశం, రఫిక్, గాదాసు రవి, కుమార్ కిషోర్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, గరిగె శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య గౌడ్, నన్ను, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం సరఫరా

- త్వరలో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** జూలపల్లి మండలంలోని కాచాపూర్, కుమ్మరికుంట మరియు ఎలిగేడు మండల కేంద్రంలో మరియు దూళికట్ట గ్రామాలల్లో రేషన్ దుకాణలల్లో బుధవారం అదనపు కలెక్టర్ వేణు,ఆర్డీఓ గంగయ్య తో కలిసి లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 55 రేషన్ దుకాణాల ద్వారా డీలర్లు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఇప్పటికే సన్న బియ్యం సరఫరా చేశామని పేర్కొన్నారు. త్వరలో నియోజకవర్గంలో అదనంగా కొత్త రేషన్ షాపులు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రేషన్ డీలర్లు, లబ్దిదారులు,మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పంపిణీలో ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే, సీఎం ఫోటో మాత్రమే పెట్టారని ప్రధానమంత్రి ఫోటో ఎక్కడ..?

- ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోయిన బిజెపి నాయకులు
- సన్నబియ్యానికి కేంద్రానికి సంబంధం లేదు
- ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** పట్టణంలోని సుభాష్ నగర్లో జరిగిన ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమంలో గందరగోళం నెలకొంది.కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద రేషన్ కార్డుదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా,ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత కార్యక్రమంగా నిర్వహించింది.ముఖ్యమంత్రి,స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, బియ్యం పంపిణీ చేశారు.అయితే,ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటం లేక పోవడంతో బీజేపీ,బీజేవైఎం నాయకులు ఉప్పు కిరణ్, కావేటీ రాజగోపాల్,పెంజర్ల రాకేష్,గుడ్ల సతీష్,సొల్లూరి మణికంఠ, పిట్ట వినయ్,మదుకర్ ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లారు.రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోదీ ఫోటో పెట్టక పోవడంపట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.పథకం కేంద్ర ప్రభుత్వానిది అయినప్పుడు, మోదీ చిత్రపటం ఎందుకు లేదని ఎమ్మెల్యే విజయ రమణారావును ప్రశ్నించారు.ఎమ్మెల్యే విజయ రమణారావు బదులిస్తూ కేవలం రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్లు అదనంగా ఖర్చు పెట్టి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.సన్నబియ్యానికి కేంద్రానికి సంబంధం లేదని నచ్చజెప్పారు.

## నారాయణరావుపల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** మండలంలోని నారాయణరావుపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ మొల్గూరి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో తప్పులను ప్రశ్నిస్తే దాడుల

**భూపాల్ సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** గత నెల 30 న కల్లెపల్లి అశోక్ పైన జరిగిన దాడి ని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు. బుదవారం రోజు అశోక్ నివాసం లో అశోక్ ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ప్రజలకోసం,ప్రజా ఆస్తులను కాపాడడం కోసమే సిపిఎం పార్టీ కార్యకర్తలు నిరంతరం పనిచేస్తారని ఇలాంటి తరుణంలో అక్రమాలను వెలికితీస్తున్నాడనితో అశోక్ పై దాడి జరిగినట్టుగా స్పష్టంగా కనబడుతుందన్నారు ఇలాంటి దాడులు జరగకుండా పోలీస్ శాఖ మరియు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి గ్రామాలలో విచ్చలవిడిగా మద్యానికి బానిసై బెల్టు షాపులో నిర్వహణ కారణంగా అనేకమంది ఆవేశాలతో దాడులకు పాల్పడుతున్నారని గ్రామాలలో సంబంధిత అధికారులు గానీ పోలీస్ యంత్రాంగం గ్రామాలను స్వయంగా సందర్శించి నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మళ్లీ భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకునేవిధంగా మరియు గ్రామాలలో మద్యం విచ్చలవిడిగా అమ్మేందుకు వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరడం జరుగుతుందన్నారు, అశోక్ పైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రబెల్లి ముత్యంరావు, సిపిఎం నాయకులు మోదుంపల్లి శ్రావణ్, తాండ్ర అంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుల బకాయిలపై ప్రభుత్వం 5శాతం రిబిట్ అందిస్తుంది

- ఎర్లీ బర్డ్ ఆఫర్ సద్వినియోగం చేసుకోండి
- ఆకుల వెంకటేష్. మున్సిపల్ కమిషనర్



**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ ప్రజలకు తెలియ జేయునది ఏమనగా తెలంగాణ ప్రభుత్వము 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన మీ యొక్క ఆస్తిపన్నుల బకాయిలపై 5 శాతం రిబేటు అందిస్తోందనీ ఈ అవకాశం 30-04-2025 వరకు మాత్రమే వర్తించును. కావున పెద్దపల్లి పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని మీయొక్క ఆస్తి పన్నుల బకాయిలను వెంటనే చెల్లించి పెద్దపల్లి పట్టణాభివృద్ధికి సహకరించగలరని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు.

## చలో సుల్తానాబాద్ పోస్టర్లు ఆవిష్కరణ




**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ఈనెల 8న సుల్తానాబాద్ సాయి గార్డెన్ లో నిర్వహించతలపెట్టిన జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా 2వ మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగులమల్యాల రామయ్య కోరారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం చలో సుల్తానాబాద్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ డిమాండ్లతో నిర్వహించే మహాసభకు ఉమ్మడి జిల్లాలోని బ్రాస్ బ్యాండ్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజన్న, పట్టణ అధ్యక్షుడు రాజ్ మహమ్మద్, ఎండి సాయిబాబే సేన్, లక్ష్మీనారాయణ, రాచకొండ చందు, సోనాయి శంకర్, సోనాయి ప్రశాంత్ కుమార్, బిదుదల మల్లయ్య, కల్లేపల్లి లింగయ్య, గద్దెల రాజు, ఏదునూరి భూమయ్య, తదితులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్న బియ్యం లాంఛనంగా పంపిణీ

**తహసిల్దార్ రామచంద్రావు**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా గర్రెపల్లి, శాస్త్రినగర్ లో లాంచనంగా పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ రామచంద్రరావు తెలిపారు.

# పేదల కంచలో సన్న బియ్యం

- **మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ చేతుల మీదుగా ప్రారంభం**



**గంభీరావుపేట ఏప్రిల్ 2 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి రిబ్బన్ కట్ చేసి చౌకాదారు సముదాయంలో సన్నబియ్యాన్ని ఉచిత పంపిణీ ప్రారంబించారు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ మారుతి రెడ్డి పాల్గొన్నారు. విజయ మాట్లాడుతూ, ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో ఉండడానికి ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశపెట్టడమే కాకుండా, సన్న బియ్యం పథకం ద్వారా వసతి గృహాలు, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేదవాడి కంచంలోకి సన్నబియ్యం బువ్వ రావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టి దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి కడుపునిండా అన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చారని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తూ అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుయినా ప్రభుత్వం భరిస్తుంది అన్నారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో,ఎమ్మార్వో మారుతి రెడ్డితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు ఏఎంసీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యూత్ పార్టీ అధ్యక్షులు, మండల యూత్ పార్టీ అధ్యక్షులు, మరియు సోషల్ మీడియా, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల స్థాయి రేషన్ షాపుల డీలర్లు హాజరైనారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌కు సోలార్ విద్యుత్తు ఏర్పాటు


- **సోలార్ విద్యుత్తును ప్రారంభించిన కిట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్**
- **ఉన్నత్ భారత్ అభియాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు**

**హుజురాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలోని బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ కనెక్షన్ ను కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్.. కిట్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం, ఐఐటి ఢిల్లీ సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఉన్నత్ భారత్ అభియాన్" కార్యక్రమం కింద సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి కిట్స్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం పంపిన ప్రతిపాదనల మేరకురూ. లక్ష మంజూరయ్యాయి. సోలార్ విద్యుత్ ప్రారంభం అనంతరం కిట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ మాట్లాడుతూ.. సింగాపురం గ్రామంలో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న మినరల్ వాటర్ ప్లాంట్‌కు సోలార్ విద్యుత్ ను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలోని సింగాపురం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి యూనిట్ల ద్వారా శ్రమదానం, అక్షరాస్యత, సామాజిక సమస్యలపై గ్రామస్తులకు అవగాహన పంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. సింగాపురం గ్రామ అభివృద్ధిలో తమ కళాశాల ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం అందించడం మంచి పరిణామమని అన్నారు. ఇందుకు కృషి చేసిన కిట్స్ ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సోలార్ ప్లాంటు ఏర్పాటు ద్వారా వాటర్ ప్లాంట్‌కు విద్యుత్ భారం తగ్గుతుందని అన్నారు. భవిష్యత్తులో సోలార్ ద్వారా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని, ఈ విషయమై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని, ప్రస్తుత కాలంలో సోలార్ విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని అన్నారు. గ్రామాల్లోనూ నివాస గృహాల పై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం గణనీయంగా పెరిగిందని అన్నారు.



చిన్న కుటీర పరిశ్రమలు కూడా సోలార్ విద్యుత్ను వినియోగించుకోవాలని అన్నారు. హైడల్, థర్మల్ విద్యుత్‌కు సోలార్ విద్యుత్ ప్రత్యామ్నాయం అవుతోందని, ప్రభుత్వాలు కూడా సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్, ఎలక్ట్రికల్ విభాగ అధిపతి యోగేష్ పుండాలిక్, ప్రాజెక్ట్ ఇంజనీర్ మనోజ్, డా. ఏ కొమురయ్య, ఎం రాకేష్, విద్యార్థులు అభినాష్, సైనికి, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ప్రభాకర్, రాజ్ కుమార్, ప్రశాంత్, సత్యం పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ లక్ష్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్2(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్న గారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం పథకానికి భారీ స్పందన లభిస్తోందని అయన అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపొందించిన ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం 3 లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయనుందని ఇందులో 60 శాతం నుంచి 80 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు. దాదాపు 5 లక్షల మందికి 6,000 కోట్ల మేర ఈ రుణాలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని అర్హులైన ప్రతి ఒక్కరు ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ అమలు చేయడం రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు అని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. నిరుద్యోగ యువతకు ప్రోత్సాహక ంగా రాజీవ్ వికాసం, పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు ధన్యవాదాలుతెలుపుతున్నామన్నారు.

# దుండగులపై చర్యలు తీసుకోవాలని

- **డిప్యూటీ తహాశీల్దార్ కి వినతిపత్రం అందజేసిన రైతులు**



**ముత్తారం, ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ముత్తారం మండలంలోని పారుపల్లి చెరువు తూములను అక్రమంగా తెరుస్తున్న దుండగలపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహాశీల్దార్ కి రైతులు బుధవారం రోజున వినతి పత్రాన్ని సమర్పించారు. పారుపల్లి చెరువుకు సంబంధించి తూం గేట్లను కొంత మంది దుండగులు రాత్రి సమయంలో పూర్తి స్థాయిలో ఎత్తి నీటిని వదులుస్తు న్నారని, దీని కారణంగా చెరువులో నీటి సామర్థ్యం తగ్గి సాగునీటికి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. దీనిపై విచారణ చేపట్టి నీటిని వదులుతున్న దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి అందజేసిన వారిలో రైతులు పర్శవేన శ్రీనివాస్ , అమ్ము కుమార్, మద్రి మల్లయ్య, అమ్ము శ్రీనివాస్, బైరి కొంరయ్య, మార్త సంతోష్, ఐద లక్ష్మయ్య, మధురకవి శ్రీనివాస్, ద్రాక్షపు వెంకటేష్, మల్యాల నందం, కలవేన దేవేందర్, అమ్ము రమేష్, తంగేళ్ళ దేవేందర్, దుంద్ర విష్ణు, అమ్ము శ్రీనివా స్, మేకల మల్లయ్య తదితరులున్నారు.

# రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

- **వాడ వాడలా ఉత్సాహంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర**
- **గాంధీ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం**
- **బీజేపి మత రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు**
- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



**హుజురాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలకు పాల్పడుతూ,రాజ్యాంగాన్ని ఉల్లంగిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుదవారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని పోతిరెడ్డిపేట గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాష్ట్రీయ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను గ్రామంలోని వాడ వాడకు నిర్వహించారు.రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ భారత్ జోడో పాదయాత్ర ద్వారా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా దేశమంతటా పాదయాత్ర చేపట్టారనీ,తద్వారా బీజేపి రాజ్యాంగ విరుద్ధ పనులకు అడ్డుకట్ట వేయగలిగామని అన్నారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను విమర్శిస్తూ అవమాణపరిచారని,మతాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు.తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.స్వాతంత్రం కొట్లడిన గాంధీజీనీ, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలను కాపాడతమని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు,యూత్ నాయకులు,మహిళా నాయకురాల్లు,కాంగ్రెస్ అనుభంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**హుజురాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐ.ఎన్.టి.ఎస్.ఓ) పరీక్షలో హుజురాబాద్ పట్టణంలోని శ్రీ కాకతీయ పాఠశాల (శ్రీ చైతన్య కరికులం) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో మాడిశెట్టి శ్రీహర్షిత, రెండవ స్థానంలో చిలకమారి హర్షిత, మూడో స్థానంలో సకినపల్లి శ్రీజ, దెనికన మేఘన్ష్, నాలుగో స్థానంలో భారత సాత్విక, పల్లేని సాయి, ఐదో స్థానంలో పడాల అభినందిక, పొద్దుటూరి సహస్ర రెడ్డి లు గోల్డ్ మెడల్స్, ప్రైజ్ లు, సర్టిఫికేట్లు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు 78 మందికి కన్సోలేషన్ ప్రైజ్ లు, ఏడుగురికి స్పెషల్ ప్రైజ్‌లు, పొందారని చెప్పారు. పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ముద్రకోల రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డిన్ శ్రీనివాస్, రజిత, మల్లేష్, అనూష, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# నేడు హరిపురంలో వైద్య శిబిరం

**ముత్తారం, ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ముత్తారం మండలం హరిపురం గ్రామంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తాజా మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు తెలిపారు. బుధవారం రోజున ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని మాజీ సర్పంచ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్ రైజ్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, గుండె పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్ జాన్కంపేట్ గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్

**ఎడపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు ఎడపల్లి మండలం నెహ్రూనగర్, జాన్కంపేట్ గ్రామాలలో జై బాపు జై భీం జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిజామాబాద్, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి సత్యనారాయణ, కార్యక్రమ ఇంచార్జి యాదగిరిలు ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జై బాపు... జై భీమ్. జై సమ్మిదాన్ ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. మతాల మధ్య చిచ్చు పెడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మోడీ సర్కారు తూట్లు పెడుతుందని దాంతో మత ఘర్షణలు చెలరేగి హిందూ ముస్లిం వేరు వేరు అనే సంకేతాలు వెళ్లడంతో ప్రశాంత వాతావరణం లేకుండా పోతుందన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మతాలకు అతీతంగా భారతదేశ ప్రజలు అందరూ ఒకే గొడుకు కింద వస్తారని, మతాలను రెచ్చగొడుతున్న కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటి లింగం, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, నెహ్రునగర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆమానుల్లా షరీఫ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఖాజా, మాజీ ఎంపీటీసీ అయూబ్ ఖాన్, ఏజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరిదాస్, సున్నపు వడ్డేన్న, నీరడి రవికుమార్, మైనార్టీ సెల్ ఎడపల్లి మండల అధ్యక్షులు షేక్ తాహెర్, మండల ప్రధాన కార్యదర్శి ఎజాజ్, జానకంపేట కాంగ్రెస్ నాయకులు రాధా కిషన్ గౌడ్, జహీర్, లింగంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య విగ్రహానికి స్థలం కేటాయించాలి



**రుద్రంగి, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి స్థలం కేటాయించడంతో పాటు కురుమ కులము, గొల్ల కురమ కులం ఒకటి కాదు అని నిర్ధారణ చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు దర్శనపు లింగయ్య, సంఘ సభ్యులతో కలిసి బుధవారం తాసీల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ కులము బిసి–బిలో ఉంటే, గొల్ల కురుమ కులం బిసి–డికి చెందుతుండన్నారు. కురుమ కులముకు, గొల్ల కురుమ కులానికి ఎలాంటి సంబడం లేదన్నారు. కురుమ యాదవ కార్పోరేషన్ ఒకటిగా పెట్టడంతో అధికంగా ఉన్న బిసి– బికి కురుమ కులము సభ్యులు నష్టపోవల్సివస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వర్గీకరణ ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. నిజాం నిరంకుళ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోదుడు దొడ్డి కొమురయ్య విగ్రహానికి మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుడు సంఘం మండల నాయకులు బైరి గంగమల్లయ్య, దర్శనపు గంగమల్లయ్య, పెంటల భూమయ్య, అమరగొండ రాజయ్య, దర్శనపు గంగాధర్లతో పాటు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**కథలాపూర్, ఏప్రిల్ 2,(జనంసాక్షి) :** కథలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల యావత్ మండల గౌడ్ అన్నల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బి.సిసంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్,జిల్లా గౌడ కార్యదర్శి అల్లకొండ లింగ గౌడ్,మండల అధ్యక్షులు,బొంగు నడిపి సత్యనారాయణ గౌడ్,సురుగు మహేష్ గౌడ్ ,ఏఎంసీ చైర్మన పూండ్ర నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కాయితి నాగరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎండి అజీమ్ ,సురిగి శ్రీనివాస్ పల్లె గంగాధర్ , బత్తిని కాసా గౌడ్,ఉత్కం శ్రీనివాస్ గౌడ్,నరేందర్ గౌడ్,యాగండ్ల రమేష్ గౌడ్,నేరెళ్ల శంకర్,బైరగుడి దేవయ్య యావత్ మండల గౌడన్నలు పాల్గొనడం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం కొనసాగిద్దాం. జై గౌడ్ అన్న జై జై గౌడ్ అన్న నినాదలు చేశారు.

# మహనీయుల చరిత్ర తెలిస్తేనే మార్పు సాధ్యం

- **సర్వాయి పాపన్న ఉద్యమ స్ఫూర్తిని ముందుకు కొనసాగిస్తం**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, (జనంసాక్షి) :** అట్టడుగు వర్గాల కోసం ఆనాడు త్యాగం చేసిన మహనీయుల చరిత్ర తెలుసుకుంటెనే మంథని నియోజకవర్గంలో మార్పు సాధ్యమవుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పోరాటయోధుడు సర్థార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్బంగా మంథని పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్బావం చెందిన బీఆర్ఎస్ పార్టీ పోరాటయోధులైన సర్వాయిపాపన్న, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలాంటి మహనీయుల స్పూర్తి, ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఆలోచనా విధానాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. సాధించుకున్న తెలంగాణానే కొద్ది మేరకే మహనీయుల చరిత్రను చెప్పగలిగామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో ఓవైపు నీళ్లు నియామకాలు, నిధులు సాధించకుంటూనే మరోవైపు చరిత్రకారులు, ఉద్యమకారులతో పాటు బహుజనుల చరిత్రను వెలికితీశామన్నారు. ఆనాడే గోల్కొండ ఖిల్లాను స్వాధీనం చేసుకున్న పోరాటవీరుడు సర్వాయి పాపన్న అని, అది బీసీ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు. అయితే మంథని నియోజకవర్గంలో మహనీయుల చరిత్రను దాచిపెట్టారని, అనేక ఏండ్లుగా మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే చరిత్రహీనులు రాజ్యమేలుతున్నారని అన్నారు. ఇక్కడ రాజ్యాంగం, మహనీయుల చరిత్ర తెలుసుకోకపోవడమే బానిసత్వానికి ముఖ్య కారణమైందన్నారు. రాజ్యాంగం, ఓటు విలువ తెలిసి ఉంటే మనమే పాలకులుగా ఉండేవాళ్లమని ఆయన గుర్తు చేశారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ మహనీయుల చరిత్రను చాటి చెప్పాలన్నదే తన ముఖ్య ఉద్దేశ్యమని, అయితే తాను ఓట్ల కోసమే మాట్లాడుతున్నట్లు కొంతమంది ఆలోచన చేశారని, కానీ తాను ఓట్లు,సీట్ల కోసం పుట్టలేదనే విషయాన్నిప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రస్తుత పాలకుల వైఫల్యాల మూలంగా కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ఆయన అన్నారు. సర్వాయిపాపన్న దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సావిత్రీబాయి పూలే లాంటి మహనీయులు అంటే ఎవరో తెలువాలని, అప్పుడే నియోజకవర్గంలో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సర్థార్ సర్వాయి పాపన్న ఉద్యమ స్పూర్తిని నియోజకవర్గంలో ముందుకు కొనసాగిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సన్మానం



**జమ్మికుంట, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ఇటీవల సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమైన గండి రంజిత్ కుమార్ గౌడ్ ను బుధవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాడిచెట్టు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ వోడితల ప్రణవ్ కు విన్నవించారు.గత ప్రభుత్వం విఫలమైంది కాబట్టి ఈ ప్రభుత్వమైనా పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా గీత కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులు తెలంగాణ రాష్ట్రంలో తాడిచెట్టు ప్రమాదంలో చనిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు కూడా ఆ కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా రాకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వంతో మాట్లాడి బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా అందే విధంగా కృషి చేయాలని ప్రణవ్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ,మార్కెట్ డైరెక్టర్ గడ్డం దీక్షిత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి**
- **మానాలలో సన్నబియ్యం పంపిణీని పథకం ప్రారంభం**



**రుద్రంగి, ఏప్రిల్ 2(జనంసాక్షి) :** రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని, సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రుద్రంగి మండలంలోని దేగావత్ తండా,మరియు బడి తండా గ్రామాల పరిధిలో గల రేషన్ దుకాణంలో బుధవారం ఆయన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి, నాయకులు గంగా నర్సయ్య,మోహన్,వంశీ,గురుదాస్, గంగాధర్, అమర్సింగ్గ్, రవీందర్,బంకట్ లాల్,రాజు, తిరుపతి,మాజీ సర్పంచ్,దెగవత్ తిరుపతి,మహిళలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న

- **జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం**



**వీణవంక, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** వీణవంక మండల కార్యక్రమ నికి మండల ఇంచార్జ్గా జిల్లా కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కల్వల రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు మల్లా రెడ్డిలు నియామకం మండల కేంద్ర కాంగ్రెస్ ఆఫీస్ ఆఫీస్ నందు వారు పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డిఏ భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ రచయిత అంబేద్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం వీణవంక మండలంలో అన్ని గ్రామాలలో ఈ నెల 4 న చల్లూరు గ్రామంలో ప్రారంభించి 11న వీణవంక మండల కేంద్రంలో ముగింపు అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్,గంగాడి తిరుపతి రెడ్డి, ఈదునూరి పైడి కుమార్,కల్వల సదాశివరెడ్డి,బండారి లక్ష్మణ్,గుంపుల గట్టయ్య,సురేష్,నారాయణ తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివారం బ్రిడ్జి నిర్మాణంతో వ్యాపార అభివృద్ధి

- పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆరెందపై బ్రిడ్జి నిర్మాణం గుర్తుకు రాలేదా
- మంథనిలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని (జనంసాక్షి) :** మంథని అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పని చేస్తున్నారని, మంథని-శివారం గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణంతో వ్యాపారం అభివృద్ధి చెందుతుందని, పెద్దబాలశిక్ష చదివిన వాళ్ళకి అభివృద్ధి అంటే ఏం తెలుస్తుందని, పది ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆరెందపై బ్రిడ్జి నిర్మాణం గుర్తుకు రాలేదా అంటూ మాజీ ఎమ్మెల్యే జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధును వారు ప్రశ్నించారు. మంథనిలో బుధవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, ప్రచార కమిటీ అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్, మంథని సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ. మంథని ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం అభివృద్ధి పనులు చేస్తుంటే, ఓర్వలేక విషం కక్కుతూ, ఇష్టం వచ్చినట్టు పుట్ట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పత్రిక, మీడియాకు కనబడాలని ఉద్దేశంతో పుట్ట మధు ఉన్నారని వారు ఆయనపై మండిపడ్డారు. మంథని- శివారం గోదావరి నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు చిన్న, సన్నగా రైతులకు కూరగాయలు గాని ప్రతి ఒక్క వస్తువు అమ్ముకుని జీవన ఉపాధి పొందుతున్నారని, నీకు జ్ఞానం లేదని పెద్ద బాలశిక్ష ఫోస్ట్ ద్వారా పంపిస్తామని జ్ఞానం పెంచుకోవాలని సూచించారు. మంత్రి శ్రీధర్ బాబు మంథనిలో జన్మించారని, శివారం పరిసర ప్రాంత ప్రజలు మంథనికి వస్తువులుగాని, ఎరువులు గాని ఇతర పనుల కోసం వస్తు వెళ్తుంటారని బ్రిడ్జి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఆరెంద గ్రామం వద్ద, బోయిన్ పేట వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయలని అంటున్నావు కదా. మరి 10 ఏండ్లు నువ్వేం చేశావని, అధికారం పోయకా అభివృద్ధి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నది ఎవరో మంథని నియోజకవర్గ ప్రజలకు తెలుసునని తెలిపారు. ఆరెంద, బోయిన్ పేట బ్రిడ్జి మంత్రి శ్రీధర్ బాబు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ మిడిదొడ్డి మధుసూదన్, బొమ్మగాని రవి గౌడ్, చొప్పరి బాపులను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మిడిదొడ్డి రవీందర్ ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, పోలుదాసరి సాయికుమార్, నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, గుర్రం లక్ష్మి మల్లు, కొలిపాక శంకర్, గోడిసెల సంపత్, పెండ్లి నారాయణ, పవన్ కళ్యాణ్, తోట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంథని మండలం పుట్టపాక గ్రామంలో మాజీ సర్పంచ్ రోడ్డ మమత తండ్రి కుడిది లచ్చయ్య ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.

## కొవ్వొత్తులతో సంఘీభావ శాంతి ర్యాలీ



**గోదావరిఖని, (జనంసాక్షి) :**పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల న్యాయం చేయాలని కోరుతూ ఇంటర్-డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపిఎఫ్) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సంఘీభావ, శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక లేబర్ కోర్టు నుండి ప్రారంభమై వికె రెడ్డి, రీగల్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు కొనసాగింది. క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, భక్తులు పెద్ద సంఖ్యలో కొవ్వొత్తులు వెలిగించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం దేశవ్యాప్తంగా అన్ని మతాల వారు ఐక్యతగా ఉండాలని, వారి భద్రత, క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొని క్రైస్తవుల ఐక్యతను చాటిచెప్పారు. ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి ప్రాంతంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐపిఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి.రవి పాల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిల్కెట్, ట్రెజరర్ పాస్టర్ కె.సొలోమన్ రాజు, జాయింట్ ట్రెజరర్ పాస్టర్ డి.గాబ్రియేల్, సిఎస్ఐ పాస్టర్ రెవ లక్మణ్ జాకబ్, ఐపిఎఫ్ పాస్టర్లు పాస్టర్ ప్రకాష్, థామస్, ఇతర పాస్టర్లు, జిమ్మి బాబు, దయానంద్ గాంధీ, విలాసాగరపు శ్రీనివాస్ తదితరులున్నారు.

## బియ్యాని రాజును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ముత్తారం ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముత్తారం మండల ఉపాధ్యక్షుడు బియ్యాని రాజు ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం రోజున పరామర్శించారు. రాజు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, జంగా వెంకట్ రెడ్డి, ఎర్రం సదానందం, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో గుంత పొంచున్న ప్రమాదం



**ముత్తారం, ఏప్రిల్ 02(జనంసాక్షి) :**ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో మూలమలుపు వద్ద ప్రమాదం పొంచుంది. ప్రధాన రహాదారిని ఆనుకొని ఉంది గ్రామానికి వెళ్లే డ్రైనేజీ కాలువపై ఉన్న కల్వర్టు కూలి గుంత ఏర్పడింది. అయితే ఈ గుంత కారణంగా ప్రమాదం సం భవించే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ఈ మార్గం గుండా వెళ్లే క్రమంలో గమనించకపోతే గుం తలో పడే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రాత్రివేళలోనైతే ఈ పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. ఇప్పటి కైనా అధికారులు స్పందించి కల్వర్టుపై ఏర్పడిన గుంత వద్ద ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకముందే మరమ్మత్తు చర్యల చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీవాణి ప్రైవేట్ స్కూల్ పై కేసు నమోదు



**ముస్తాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ముస్తాబాద్ పట్టణంలోని శ్రీవాణి స్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ బుధవారం తెలిపారు. శ్రీవాణి పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను నిబంధనలకు విరుద్ధంగా మెయిన్ రోడ్డుపై మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు రోడ్డుపైన వచ్చే పోయే వాహనాలకు అంతరాయం ఏర్పడ్డది. ఒకవైపు రోడ్డును మూసివేసి మరోవైపు డీజే సౌండ్, ఎల్ఈడి భారీ స్క్రీన్ లతో వేదిక ఏర్పాటు చేశారన్నారు. దీంతో ఒకవైపు రహదారిపై వచ్చి పోయే వాహనాలు ప్రమాదాలకు గురై పలువురు గాయపడ్డారని వివరించారు. పలువురి ఫిర్యాదు మేరకు స్కూల్ యాజమాన్యంతో పాటు డిజె సౌండ్ నిర్వాహకులు, ఎల్ఈడి స్క్రీన్ నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



**చిగురుమామిడి, ఏప్రిల్ 2(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పిలుపుమేరకు దేశవ్యాప్తంగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి చిగురుమామిడి మండల ఇంచార్జ్ గడ్డం విలాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అలాగే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తా అనే అంశంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ కొరకై సామాన్య హక్కులను కాపాడేందుకు చేసే ఉద్యమమే జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం అని అన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ తన విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసికట్టుగా పాల్గొని కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటదని, ఈ దేశానికి రక్ష భారత రాజ్యాంగమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దిన్, ఓరుగంటి భారతీదేవి, పూల లచ్చిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబుద్దీన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అందమేకల పరుశురాములు మండల గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణు, మాజీ సర్పంచులు వంగర మల్లేశం, శ్రీమూర్తి రమేష్, నాయకులు మాచమల్ల కిషోర్, మిట్టపల్లి ఆదర్శ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

- కాంగ్రెస్ నాయకులు




**ఇబ్రహీంపట్నం, మార్చి 2, (జనంసాక్షి) :** మండలం లోని ఎర్దండి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం అమలు చేయడం జరిగింది. లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అధికారుల సమక్షంలో అందజేశారు. అనంతరం నాయకులు రాజ్ కుమార్, లక్కడి నర్సవ్వ లు మాట్లాడుతూ పేదవాళ్ల కల నెరవేరినందుకు ఆనందం గా ఉందని, లబ్ధిదారులతో కలిసి సీట్లు పంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, జువ్వాడి నర్సింగారావు కి, కృష్ణా రావు గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మనోజ్, మాజీ సర్పంచ్ చిన్న రాజన్న డీలర్ అనురాధ, గట్ల సుధాకర్, జీపీ సిబ్బంది రతన్, సేరా గంగాధర్ పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి..

# విద్యా సంస్థల్లో దరఖాస్తులు ఆహ్వానం..

◆ **కార్మికుల పిల్లలకు 50శాతం సీట్లు కేటాయింపు..** ◆ **ఇతరులకు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయింపు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ ఈ ఆర్ధిక సంవత్సరం నూతన ప్రవేశాలకు 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వారి భవిష్యత్ ప్రణాళికలు మెరుగుపరచటానికి సింగరేణిలో ఉన్న విద్యా సంస్థలలో 9 పాఠశాలలు, ఒక మహిళా జూనియర్ కాలేజ్, ఒక మహిళా డిగ్రీ, పీజీ కాలేజ్, ఒక పాలిటెక్నిక్ కాలేజ్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పాలిటెక్నిక్ నస్పూర్ కాలేజీలో 50శాతం సీట్లు కేటాయించడం జరుగుతోంది. ఇతరులకు మెరిట్ ప్రతిపాదికన సీట్లు కేటాయించనున్నారు. పాలిటెక్నిక్ కోర్సులు వాటి వివరాలు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీర్, ఈ సంవత్సరం, డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ మైనింగ్ ఇంజనీరింగ్ తదితర కోర్సులు ఉన్నాయి. ప్రత్యేకించి అబ్బాయిలకు,




అమ్మాయిలకు సపరేట్ హాస్టల్ వసతి సదుపాయం ఉంటుంది. ఇదే విధంగా ఆర్‌జీ-1 సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు కోరారు. ప్రత్యేకించి మహిళా జూనియర్ కాలేజీ, మహిళా డిగ్రీ అండ్ పీజీ కాలేజీ కొత్తగూడెంలో ఉన్నాయి. ఇందులో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, (ఈఎం అండ్ టీఎం) ఎంఈసీ-ఈఎం, ఇంటర్మీడియట్ తో పాటు జేఈఈ, నీట్, సీఎల్ఏటీ, సీపీటీలో కోచింగ్ ఇవ్వనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి తల్లిదండ్రులు ధరఖాస్తులకు స్థానిక సింగరేణి హైస్కూల్ సెక్టార్-2 ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ 9490882498, లేదా స్వర్ణలత 9849772512ను సంప్రదించి.. అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం కోరింది.

## కార్మికుల పెన్షన్ ఫండ్‌కు

# యజమాన్యాలు..

**- మరో రూ.10 ఇచ్చేందుకు అంగీకారం..**
**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు నరసింహారావు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**



పెన్షన్ నిధికి టన్నుకు మరో రూ.10 చొప్పున కోల్ కంపెనీలు అదనంగా ఇవ్వాలని సీఐటీయూ, ఎఐటీయూసీ, బీఎంఎస్ యూనియన్స్ ఒత్తిడి మేరకు అంగీకరించాయి. ఈ విషయాన్ని సిఐటియు, జేబీసీసీఐ మెంబర్ మంద నర్సింహారావు తెలిపారు. చాలాకాలంగా పెన్షన్ నిధి స్థిరత్వం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఫిబ్రవరి 2024లో జరిగిన బాట్ సమావేశంలో జూన్ 2024లో బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పడిందన్నారు. దీనిలో యూనియన్ల తరపున సీఐటీయూ, బాట్ సభ్యుడు డీడీ రామానందన్‌ను చేర్చారు. కమిటీ మొదటి సమావేశం జూలై 2024లో జరిగిందన్నారు. దీనిలో అచారి, సీఎంపీఎఫ్ఓ పీపీటీ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారన్నారు. అసలు విషయం ఏమిటంటే పెన్షన్ తగ్గించాలని యజమాన్యం తరపున ప్రతిపాదించారని, డి.డి.రామానందన్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, ఈ నిర్ణయం కోసం బాట్ (బోర్డ్ ఆఫ్ ట్రస్ట్) యూనియన్స్ నాయకులందరినీ ఇందులో చేర్చాలని అన్నారు. దీనిపై ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. బాట్ (బోర్డు ఆఫ్ ట్రస్ట్) యూనియన్ ప్రతినిధులు కూడా ఉన్నారని పేర్కొన్నారు.



**ఎల్లవతల్లి ఉత్సవ విగ్రహాలతో ఘనంగా శోభాయాత్ర..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లవతల్లి ఉత్సవ విగ్రహాలతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. గోదావరిఖనిలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ ప్రతిష్టలో భాగంగా బుధవారం ఉత్సవ విగ్రహాల దాత ఆరెల్లి స్వాతి-కుమారస్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను స్థానిక మార్కండేయ శివాలయం నుండి ఉదయం 7 గంటలకు శోభాయాత్ర నిర్వహిస్తూ రాజేష్ టాకీస్ మీదుగా మహిళలు కోలాటాలు.. డప్పుచప్పుల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో మెరుగు హనుమంతుగౌడ్, బాలసాని స్వామిగౌడ్, వంగ శ్రీనివాస్‌గౌడ్, మెరుగు యాదగిరిగౌడ్, రిటైర్డ్ సిఐ రాజమౌళిగౌడ్, రాచకొండ తిరుపతిగౌడ్, కోట రవిగౌడ్, గడ్డం రవి గౌడ్, బాలసాని కొమురయ్యగౌడ్, సిరిశెట్టి తిరుపతిగౌడ్, మోడం సురేందర్‌గౌడ్, నేరల భీమయ్య గౌడ్, చేపూరి శ్రీనివాస్‌గౌడ్, రమేష్ గౌడ్, బెండె నాగభూషణ్‌గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, మూల అశోక్‌గౌడ్, పైడిపల్లి రామ్మూర్తిగౌడ్, పొన్నం విజయ్ కుమార్, రాజుగౌడ్, ఐరన్ యాదగిరిగౌడ్, నాగుల రమేష్‌గౌడ్, శ్రీనివాసులు, గోపి, మండ రమేష్‌గౌడ్, మాచిడి మహేందర్‌గౌడ్, గౌడ కులస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గవర్నర్‌తో 'కోలేటి' భేటీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
హైదరాబాద్ రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను బుధవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం గవర్నర్‌ను శాలువాతో సన్మానించారు. పూలబొకే, శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## శ్రమదోపిడి..అణిచివేత అంతానికి పోరాడుదాం..

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**




సీఐటీయూ జిల్లా విస్తృత సమావేశం గోదావరిఖని శ్రామిక భవన్‌లో బుధవారం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి, వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తున్నదన్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 6న కార్మిక ఉద్యమ నేత సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే వర్ధంతి నుండి ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10న శ్రామిక మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ నేత విమల రణదీవే జయంతి, ఏప్రిల్ 11న భారతీయ సామాజిక సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ క్యాంపెయిన్ సందర్భంగా 'సమకాలిన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం-అంబేద్కర్-కార్మిక వర్గ కర్తవ్యం'అనే అంశంపై సదస్సులు, సెమినార్లు జిల్లా, పట్టణ, మండల కేంద్రాల్లో నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో సామాజిక ఉద్యమ సంఘీభావ నిధిని కార్మికుల్లో, ఉద్యోగుల్లో విరివిగా సేకరించాలని అన్నారు. ఏప్రిల్ 13న జిల్లా కేంద్రాల్లో సామాజిక న్యాయ సాధన బైక్ ర్యాలీలు నిర్వహించాలని, ఏప్రిల్ 14న సిఐటియు అనుబంధ సంఘం సంఘాలు అన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా జరపాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ ప్రైవేటు కరణ ఆపాలని, కార్పోరేట్, మతోన్మాద విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, నాయకులు మెండె శ్రీనివాస్, ఎన్.బిక్షపతి, జి.జ్యోతి, ఎం.రామాచారి, డి.కొమరయ్య, సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, చిప్పకుర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 14 వరకు రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ..

**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తులు స్వీకరించడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం మెప్మా విభాగంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి అండ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కమిషనర్ (ఎఫ్ఎసి) అండ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఇబిసి (ఇడబ్లుఎస్ ) కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో ఓబిఎంఎం ఎస్ వెబ్‌సైట్ (https://tgobmms.cgg.gov.in)లో ధర ఖాస్తు సమర్పించి హార్డు కాపీలను నగర పాలక సంస్థ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోలేని వారు నిర్ణీత ప్రోఫార్మాలో ధరఖాస్తు పూరించి ఆధార్, రేషన్‌కార్డు /తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో జతచేసి నేరుగా అందించినా నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రవాణా వాహనాల యూనిట్లకు ధరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ యూనిట్లకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టాపాసు పుస్తకం, వికలాంగులైతే సదరమ్ ధ్రువీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సిఉంటుందని తెలిపారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు, కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం గా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఎల్ఆర్ఎస్ గడువు ఈ నెలాఖరు వరకు..**
ఎల్ఆర్ఎస్ పథకం గడువు ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ చెల్లించాల్సిన ఛార్జీలపై 25శాతం రాయితీ కూడా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు ఆదర్శమని అన్నారు. సామాజిక సమానత్వానికి పాటుపడిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, బీసీ సంఘ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుగ్గిళ్ళ



శ్రీనివాస్ గౌడ్, మాచెర్ల అంజయ్య గౌడ్, జక్కే వీరస్వామి, తాళ్ళపల్లి హరికుమార్ గౌడ్, సంపునూరి మల్లేశం గౌడ్, మునిగల సుధాకర్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్, పురుషోత్తం సుగుణకార్, ఆశిష్ గౌడ్, సాగర్ గౌడ్, అనిల్ గౌడ్ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రారంభమైన పాదయాత్ర

తంగళ్ళపల్లి ఏప్రిల్ 02(జనం సాక్షి).
జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను తంగళ్ళపల్లి మండలం, బద్దెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా PCC కోఆర్డినేటర్ ఆవేజ్ ఖాన్, జిల్లా కోఆర్డినేటర్ చిలుక రమేష్ హాజరై పాదయాత్రను ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా రాజ్యాంగంపై పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని రాజ్యాంగాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తుందని ప్రజలకు వివరిస్తూ ఈ పాదయాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ మార్చి02( జనం సాక్షి):
ముస్తాబాద్ మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినటువంటి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి రంభించారు. అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని, ఉగాది రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి నటువంటి ఈ సన్నబియ్యం కార్యక్రమం ద్వారా పేద ప్రజలు సన్న బియ్యం అందుతున్నాయని. గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా ఇలా పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పట్ల వారి అభివృద్ధి పట్ల ఉన్న శ్రద్ధ కి నిదర్శనం అని,దొడ్డు బియ్యం వలన రైస్ మిల్ వాళ్ళు తప్ప ఎవరికి లాభం చేకూరలేదని అన్నారు. లబ్ధిదారులు ఇలాంటి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, దీటి నరసింహులు, సద్ది మధుసూదన్ రెడ్డి, రంజాన్ నరేష్, ఆగుల్ల రాజేశం, శీల ప్రశాంత్, విజయ్, ఉచిడి బాల్రెడ్డి, నల్ల బాలెళ్ళు, రేషన్ షాప్ డీలర్లు కట్కూరి శ్యాంసుందర్, మీస శారద, మీస పూలమ్మ, తాళ్ల నవీన్ రెడ్డి, లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గురుకు సత్యం కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ఏప్రిల్ 02( జనం సాక్షి):**
ముస్తాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన గురుకు సత్యం అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 25000/-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఏళ్ళ బాల్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. వారి కుటుంబానికి ఎల్లవేళలా వారి పిల్లల చదువుల కొరకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గజేల రాజు , రంజాన్ నరేష్ ,మిడిదొడ్డి భాను, శీల ప్రశాంత్, ఆగుల్ల రాజేశం, పిట్ల విట్టల్, తలారి నర్సింలు, ఎద్దండి మహేందర్, మద్దికుంట సత్తన్న, జాల బిక్షపతి, కంచం నరసింహులు, అనమేని రాములు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బాసటగా నిలిచిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య..

తంగళ్ళపల్లి ఏప్రిల్ 02(జనం సాక్షి).
ప్రమాదవశాత్తు చింత చెట్టు పై నుండి పడి మృతి చెందిన బంటు ఆనందం కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపూర్ గ్రామానికి చెందిన బంటు ఆనందంకు రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. గత వారం రోజుల క్రితం చింతకాయ తెంపేందుకు చెట్టు పైకెక్కి జారి కింద పడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడ్డ పరిస్థితి నెలకొంది.ఆనందం మృతి చెందడంతో కనీసం దహన సంస్కారాలు చేసేందుకు కూడా డబ్బులు లేక దీన పరిస్థితిలో ఉన్న కుటుంబానికి గ్రామస్తుల సహకారంతో ఖననం చేశారు. ఇలాంటి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద 20వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. మృతునికి భార్య ,కుమారుడు, కూతురు ఉన్నారు. ప్రభుత్వ పరంగా వీరిని ఆదుకోవాలని సందర్భంగా ఆయన కోరారు. అలాగే బస్వాపూర్ ఎంపిటిసి పూర్మాని కనక లక్ష్మి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నే బాలయ్య, మాజీ సర్పంచ్



గుడిసెల నీరజ,ఎల్లయ్య, తాటిపాముల శ్రీనివాస్, గొడిసెల తిరుపతి, దేవయ్య, సత్తు రామ్ రెడ్డి, చంద్రమౌళి, సురేష్, మల్లయ్య, బాబు, కనకయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

మల్లాపూర్ ఏప్రిల్2 (జనం సాక్షి)
మల్లాపూర్ మండల కేంద్రంలోని భారతమాత కూడలి వద్ద తెలంగాణ తొలి రాజు బహుజన చక్రవర్తి రాజ్యాధికార పోరాట యోధులు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మల్లాపూర్ మండల సర్వాయి పాపన్న గౌడ్ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించరు. కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ గౌడ్ సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# సెక్రటేరియట్ ముట్టడికి వెళుతున్న బిజెపి మహిళా మోర్చా నాయకులు అరెస్ట్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (జనంసాక్షి)**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లు నరికివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు బుధవారం మహిళా మోర్చా రాష్ట్ర పిలుపు మేరకు చలో సెక్రటేరియట్ వెళ్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చ నాయకులను జలవిహార్ వద్ద పోలీసులు అదుపులోకి రామ్ గోపాల్రావుపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ చరవాణిలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు చలో సెక్రటేరియట్ వెళ్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకురాలను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనమున్నార్. చెట్లు నరికేస్తూ,పర్యావరణాన్ని నాశనం చేస్తున్న వారిని ప్రశ్నించేందుకు వెళ్తున్న మమ్ములను అక్రమంగా అరెస్టు



చేస్తున్న కాంగ్రెస్ వైఖరి ఎమర్జెన్సీ చీకటి రోజులను గుర్తు చేస్తుందన్నారు. ఆమె వెంట బిజెపి మహిళా మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నె హరీష, సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వైశాలి,ఎల్లారెడ్డిపేట మండలం అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ ఉన్నారు.

## మత సామరస్యాన్ని చాటిన అంజద్ అలీ

**హనుమాన్ స్వాములకు భిక్ష ఏర్పాటు**

**గతంలో వినాయక విగ్రహాలకు ఆర్థిక సహాయం**

ఎడపల్లి, మార్చి 2 ( జనంసాక్షి ) :
తెలంగాణ గడ్డ గంగాయమునా తహజీబ్ కు ప్రతీక అనే నినాదాన్ని నిజం చేస్తున్నాడు జాన్కంపేట్ గ్రామానికి చెందిన అంజద్ అలీ. మైనార్టీ వ్యక్తి అయినప్పటికీ గ్రామంలో హిందువుల పండుగలకు తనవంతుగా సహాయం అందించడంతో పాటు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయక విగ్రహాలను తన సొంత ఖర్చులతో అందిస్తూ ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కాగా, హనుమాన్ దీక్ష స్వాములకు భిక్షను



అందించి తాను మైనార్టీ అయినప్పటికీ దేవుడు అందరికీ ఒక్కడే అనే నినాదంతో మత సామరస్యాన్ని చాటారు. అంజద్ అలీ చేసిన సహాయాన్ని గుర్తించిన హనుమాన్ స్వాములు అంజద్ అలీని ఘనంగా సన్మానించారు.

# అట్టహాసంగా సాగిన మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

## నేటి నుండి రైతులకు ఉచిత అన్నదానం

**బోధన్, మార్చి 2 ( జనంసాక్షి ) :**
బోధన్ మార్కెట్ కమిటీ ఇన్చార్జి చైర్మన్ గా వైస్ చైర్మన్ అయిన చీల శంకర్ బుధవారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కల్దుర్కి సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాషా, గణపతి రెడ్డి, పోతారెడ్డిలతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా శీల శంకర్ బాధ్యతలు స్వీకరించి సంతకాన్ని చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీకి వచ్చే రైతులకు నేటి నుండి ఉచితంగా అన్నదాన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన పదవికి వన్నెతెచ్చేవిధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అన్ని చర్యలు తీసుకుంటారని చైర్మన్ చీల శంకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, యూత్ కాంగ్రెస్ బోధన్ మండల అధ్యక్షులు విఘ్నేష్, కాంగ్రెస్ నాయకులు ఖాజా పూర్ అశోక్, నరేందర్ గౌడ్, శ్రావణ్ రెడ్డి, రఫీ, శివ, కంటె రాజు, చిరంజీవి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, సాయిబాబా గౌడ్, సిబ్బంది గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## 51మంది కానిస్టేబుల్స్‌కు హెడ్‌కానిస్టేబుల్స్‌గా పదోన్నతి..

**- పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతోంది..**

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా..**

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 51మంది కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా గారు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, సూపరింటెంట్‌లు సందీప్, మనోజ్‌కుమార్, సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**భారతరాజ్యాంగం పట్ల ఢిల్లీ పార్లమెంటులో... అనుచిత వాఖ్యలను ఖండిస్తూ...**

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్.. రాజ్యాంగ పరిరక్షణ యాత్రను అనుసరిస్తూ..**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :**
బుధవారం రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కొత్తపల్లి , కరీంనగర్ రూరల్ మండలాల లోని, కమాన్ పూర్ , జూబ్లీ నగర్ గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్, కరీంనగర్ సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపల్లి మండల కో-ఆర్డినేటర్ కర్ర సత్యప్రసన్నా రెడ్డి లతో కలిసి పాదయాత్ర చేస్తూ... ప్రజలను కలుస్తూ... వారి సమస్యలను తెలుసుకుంటూ, గాంధీజి, అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమౌతుందని తెలుపుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన, ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పురుమల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాగం అనేది భారత పౌరులందరి హక్కు , అందరిని ఒకతాటి పై నడిపించడానికి రూపొందించినది. స్వాతంత్రం కోసం ఆ మహానియుడు గాంధీ పోరాడుతే, హక్కుల కోసం అంబేద్కర్ పోరాడి ఈ రాజ్యాంగాన్ని నిర్మించారు. అంతే కాకుండా స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహన్, కాంగ్రెసు నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కథలాపూర్, ఏప్రిల్ 2,(జనం సాక్షి)
హైదరాబాద్ లో గల సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ను పెట్టుకున్నారా అని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపు రెడ్డి అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్ సి యు విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసులు జరిపిన లాఠీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అంటే భయమని ఉగాది పండుగ రోజు,కోర్టులకు సెలవు ఉన్న రోజులు విద్యార్థులను అరెస్టు చేయడం అరాచకం అన్నారు. ఉగాది పండుగ రోజున విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన గిఫ్ట్ అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకొని 400 ఎకరాలు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. విద్యార్థుల గలాన్ని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటుగా పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే కాంగ్రెస్ విధానమా అని ఆయన ప్రశ్నించారు. యూనివర్సిటీల భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దొంగ రాత్రి బుల్డోజర్ లను దింపి భూమి చదును చేయించడం దుర్మార్గం చర్య అని ఆ రాత్రి వేళలో పక్షులు,జంతువులు మూగ జీవులు కేకలు పెడుతున్న కానికరం లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ,విద్యార్థులు రాబోయే రోజుల్లో మంచి గుణపాటం కాంగ్రెస్ ప్రభుత్వం నకు చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో వారి వెంట భూషన్ రావు పేట్ మాజీ ఎంపీటీసీ కొండ ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిట్ల శంకర్,పురుకుటపు గంగారెడ్డి, సూర్నేని వినోద రావు, గడ్డం శేఖర్ రెడ్డి, బద్దం మహేందర్, ముసుకు భాస్కర్ రెడ్డి,కరిపెల్లి అంజయ్య,జావిడి తిరుపతి,ముస్క శ్రీనివాస్,ముసుకు కృష్ణారెడ్డి, కారంగుల రాజారెడ్డి తదితరులు ఉన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఎడపల్లి, మార్చి 2 ( జనంసాక్షి ) :**
మేడిపల్లి మండలం లోని పలు గ్రామాలలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని దుబ్బతండా, బ్రాహ్మణ పల్లి, వడ్డాపల్లి, మంగల్ పాడ్ ఆయా గ్రామాల సమాఖ్యల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కె గంగారం, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, సీసీలు భాస్కర్, వినోద్, పాండురంగం, రషీద్, మధు, సాయిలు, గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు, వివోఏలు, ఇన్చార్జి సీసీలు, రైతులు పాల్గొన్నారు.

## పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన

## - ఎస్సై అశోక్

రుద్రంగి ఏప్రిల్ 2( జనం సాక్షి)
రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ నందు రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో షీ టీం వారి సహకారంతో రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు మహిళల పైన జరుగు లైంగిక నేరాల పైన మరియు ఈవిటీజింగ్, ప్రేమ పేరుతో వేధింపులు ,సోషల్ మీడియా నందు వేధింపులు, ఫోక్సో చట్టం పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ ప్రమీల, హెడ్మాస్టర్ సమ్మిరెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## అకాల మరణం చెందిన ఎంపీఓ కు నివాళులు

మంథని, (జనంసాక్షి) :
సూర్యాపేట జిల్లా మునగాల మండలం మండల పంచాయతీ అధికారి డి. శ్రీనివాస్ గుండెపోటుతో అకాల మరణం చెందగా బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పంచాయతీ అధికారి కాటన్ భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు అందరూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లావణ్య, సీనియర్ అసిస్టెంట్ వంశీ, పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, రామ్మోహన్, రామ్మోహన్ ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస్, సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్లు, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా నరేడ్ల వినోద్ రెడ్డి

**హుజురాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**



హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన నరేడ్ల వినోద్ రెడ్డిని నియమిస్తూ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వినోద్ రెడ్డి విశేషంగా కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతుండడంతో ఆయనను ఈ పదవిలో నియమించినట్లు వారి పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ జెండా ఎగరాలని వారు సూచించారు. నాపైన ఉన్న నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన పైన పెట్టిన ఈ బాధ్యతను మరింత ఉత్సహంతో పార్టీకోసం పనిచేస్తానని సేవాదళ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి పేర్కొన్నారు. నాపై నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్, జిల్లా అధ్యక్షుడు మధుబాబు, సహకరించిన డీసీసీ అధ్యక్షులు కవ్వం పల్లి సత్యనారాయణకి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుకి, పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డికి ఇతర జిల్లా, నియోజకవర్గ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభం

**కథలాపూర్, ఏప్రిల్ 2, (జనంసాక్షి)**



దేశంలోనే మొట్టమొదట ౧సారి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు కథలాపూర్ మండలం అంబారీపేట గ్రామంలో ఏ ఎం సి మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, తహసీల్దార్ వినోద్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యులు తొట్ల అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులతో,కలిసి ఈరోజు లాంచనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి కి అలాగే ప్రభుత్వ విప్ ఆది శ్రీను కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో%ఎ%యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ, మండల్ కాంగ్రెస్ కార్యదర్శి జవ్వాజి రవి,బీసీ సెల్ లింగ గౌడ్, అలాగే లబ్ధిదారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వావిలాల, మడిపల్లి గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

## హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్..



**జమ్మికుంట, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జమ్మికుంట మండలం వావిలాల, మడిపల్లి గ్రామాలలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ హుజరాబాద్ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మడిపల్లి, అంకుషాపూర్ నూతన కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు గా ఉప్పుల సాంబశివరెడ్డి, మిల్కూరి తిరుపతిరెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరంనేని పరుశరాములు రావు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం,మడిపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ ఎగ్గేటి కుమార్ స్వామి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం ,వావిలాల, మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, ఉప్పుల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్ ,మాసాడి కిషన్ రావు, చెన్నవేన రమేష్, కస్తూరి రాములు, ఒగ్గు కుమారస్వామి, బండి కుమార్, మిల్కూరి తిరుపతిరెడ్డి, రామిడి సూర్యతేజారెడ్డి మహమ్మద్ ఫయాజ్ ,పల్లకొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న దేవాలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.



మల్లాపూర్ ఏప్రిల్ 02(జనంసాక్షి) మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో మేడాలమ్మ, కేతమ్మ సహిత మల్లికార్జున ఆలయ నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా నేడు నిర్వహించిన విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో హాజరై ఒగ్గు పూజారులు,దేవస్థానం అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లన్న స్వామి వారు నా స్వంత గ్రామం రాఘవపేట ని చల్లగా చూడాలని గ్రామ,నియోజకవర్గ ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవిస్తూ, మంచిగా పంటలు పాండలని కోరారు. అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యే ,నాయకులను సాలువ తో సత్కరించారు.ఈ కార్య్ర కమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, అధికార ప్రతినిధి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి,మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకులు కదుర్క నర్సయ్య, శరత్ గౌడ్,రమేష్ రెడ్డి,జీవన్ రెడ్డి,బిట్ల నరేశ్,నరేశ్,లక్ష్మీ నారాయణ, సుద్దు రాజుకుమార్, సురేష్, సతీష్ లతో పాటు యాదవ సంఘ సభ్యులు బోయిని సిద్దయ్య,అల్లే ఎల్లయ్య, రాజారెడ్డి, భాస్కర్, రవికుమార్ యాదవ్,రాకెష్ యాదవ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.ఎస్ వేసవి ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 (జనం సాక్షి)**

టి జి ఎస్ డబ్ల్యూ డి సి డబ్లూ, కామారెడ్డిలో ప్రారంభమైంది మరియు బృందం దత్తత తీసుకున్న మర్కల్ గ్రామానికి వెళ్లి, వారం రోజుల శిబిరానికి నాంది పలికి, మర్కల్‌లోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దత్తత తీసుకున్న గ్రామం అభివృద్ధి కోసం సాధారణ కార్యకలాపాలకు కేటాయిస్తారు. ధీనిలో భాగంగా అక్షరాస్యత మరియు విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, పోషకాహారం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారత మరియు ఆర్థిక అభివృద్ధి కార్యకలాపాలు వంటి సామాజిక సంబంధిత అంశాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పని చేస్తారు






## ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు**

మల్లాపూర్ ఏప్రిల్2 (జనంసాక్షి)

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ భక్త మార్కండేయ స్వామి జాతర సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చిట్టాపూర్ గ్రామంలో ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్న్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పథకన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభం చేసిందని అన్నారు ఈ కార్యక్రమం లో కొత్తపెల్లి రాజేందర్ చింతామణి చిన్నారెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన "పది" పరీక్షలు

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 02 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షలు బుధవారంతో పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. సాంఘిక శాస్త్రం పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మార్చి 21వ తేదీన ప్రారంభమైన పది పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించడంతోపాటు మంచి గ్రేడ్ సాధిస్తామని దీమావ్యక్తం చేస్తున్నారు.





## రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన తహసిల్దార్

పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 02 (జనంసాక్షి):

పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి, కాస్లాబాద్, శివాపూర్, అంజని గ్రామాలతో పాటు పలు గ్రామాలలో బుధవారం తహాసిల్దార్ దశరథ్, డిప్యూటీ తాహాసిల్దార్ రవికాంత్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సన్న బియ్యం గురించి రేషన్ కార్డుదారులకు, డీలర్లకు అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్లకు తగిన సూచనలు చేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ సజావుగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, తదితరులు ఉన్నారు.



## మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా గందె రజిత ఎన్నిక

**చిగురుమామిడి, ఏప్రిల్ 2(జనం సాక్షి)**

మండలంలోని ఉదయలక్ష్మి మండల సమాఖ్య నూతన పాలకవర్గ ఎన్నికలు బుధవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో 36 గ్రామైఖ్య సంఘాల నుంచి 12 మంది పాలకవర్గ సభ్యులు ఎన్నికైనారు. సుందరగిరి గ్రామానికి చెందిన గందె రజిత అధ్యక్షురాలిగా ఎన్నిక కాగా, చిగురుమామిడికి చెందిన కోనేటి స్వప్న కార్యదర్శిగా, గొల్లపల్లి అరుణ కోశాధికారిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మండల సమాఖ్య అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. సమాఖ్యలోని అన్ని గ్రామాల సంక్షేమం కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని వారు వెల్లడించారు. నూతన పాలక వర్గ సభ్యులకు ఏపిఎం మట్టెల సంపత్, సీసీలు సత్యనారాయణ, సంపత్, వెంకటేశ్వర్లు, వెంకటమల్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బ్లెస్సికా కీ మెడల్ నగదు, బహుమతి, అభినందనలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 2, (జనంసాక్షి)**

ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి నేమురి బ్లెస్సికా కు పి. యం శ్రీ పథకం గురించి జిల్లా పరిషత్ హైస్కూల్ ఇబ్రహీంపట్నం వారు నిర్వహించిన ప్రతిభ పోటీలో డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నేమురి బ్లెస్సికా 8వ తరగతి ప్రథమ బహుమతి మెడల్, నగదు బహుమతి 500 ఐదు వందల రూపాయలు పొందినది ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు తల్లి-తండ్రులు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, లింగంపల్లి లక్ష్మి , ఉపాధ్యాయులు మండలోజు అశోక్ , అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్ గారు, బొల్లు శంకర్, వేముల నర్సయ్య , డబ్బా అంగన్వాడీ టీచర్ గంగామణి విద్యార్థిని తల్లి -తండ్రి నేమురి పద్మ -దేవదాస్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం

**బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు**

మల్లాపూర్ఏప్రిల్ 02 (జనంసాక్షి)



రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడు నాణ్యత గల భోజనాన్ని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినరు. మల్లపూర్ మండల్ సాతారం, ముత్యంపేట్, ఆయా గ్రామాలలో పాత దంరాజ్ పల్లి లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు మాట్లాడుతూ అట్టడుగు బీద పేద వర్గాలు సన్న బియ్యం తినాలి అనే కోరికను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాల ప్రజల శ్రేయస్సుకోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ సూచన మేరకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్, కటకం రాజేశం, పొట్ట సంగీత, కిషన్, జేడీ ముత్యం, జి. శ్రీనివాస్, బండారి ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగలి వెంకటి కడకుంట్ల శంకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లి లక్ష్మణ్ పల్లపు రాజశేఖర్ పాల్గొన్నారు

### ఐకెపి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో

# యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## బయట దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 2 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు గురించి వరి ధాన్యం కేంద్రాల కమిటీ సభ్యులకు,వివోఏలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ శ్రీనివాస్,ఏవో సాయికిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం జగదీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో ఈ సంవత్సరం యాసంగి పంట నుండి ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు మహిళలు చేయాలని చెప్పడం జరిగిందని,ఐకెపి ఏపిఎం జగదీష్ కుమార్ తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలో మొత్తం 11 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు నాణ్యత ఉన్న తర్వాతే ధాన్యాన్ని సేకరించాలని అకాల వర్షాలు వడగండ్ల వానల గురించి రైతులకు అవగాహన కల్పించి నష్టాలను నివారించాలని సూచించారు. రైస్ మిల్లర్లు ద్వారా ఏమైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఏవో సాయికిరణ్ మాట్లాడుతూ వరి ధాన్యం దొడ్డు రకం 2350 రూపాయలు సన్న రకం 2300 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని బయట దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. అలాగే 500 రూపాయలు బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. సన్న రకాల వడ్లలకు వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరణ చేసిన తర్వాతే కాంట చేయాలని తెలిపారు. ధాన్యంలో మట్టి, రాళ్లు,పోళ్ళు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని సేకరించాలని సూచించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అనుభవం ఉన్న లింగంపేట్ సిసి నజీర్ పాల్గొని కొనుగోలు కేంద్రాల నిర్వహణలో వచ్చే ఇబ్బందులు వాటి పరిష్కారాల గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా సమాచారం ఏవిధంగా నిక్షిప్తం చేయాలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వివోఏ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు బెస్త శాంత ఐకెపి ఎపిఎం జగదీష్ కుమార్ సీసీలు 11 గ్రామాల సంఘ కమిటీ సభ్యులు వివోఏలు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు లబ్ధి

నిజంసాగర్ ఏప్రిల్ 2 (జనంసాక్షి)
రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజల అవసర లను దృష్టిలో ఉంచుకొని పేదలకు పలు సంక్షేమ పథకాలను అందిస్తుందని నిజాంసగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని అన్నారు. మల్లూరు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండల శ్రీనివాస్ రెడ్డి రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిస్ పటేల్, సత్య గౌడ్, రాములు, జగన్, లక్షమన్దాసు,రాము రాథోడ్, మల్లూరు లో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొల్ల హనుమాన్లు, బుడిమే శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 2 (జనం సాక్షి)
కుల మతాల వివక్ష లేకుండా సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం, సమసమాజ స్థాపనే ధ్యేయంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కృషి చేశారని,సర్వాయి పాపన్న సేవలు చరిత్రను నిలిచిపోతాయని మండల గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మండల గౌడ సంఘం నాయకులు,బహుజనులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిల్చాడని,సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వంశీకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ఎండి ఫరీద్, మచ్చేందర్ గౌడ్,సంగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ సామూహిక మండల పడిపూజ

పిట్లం,ఏప్రిల్02,(జనం సాక్షి)
మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో బుధవారంనాడు గురు స్వాములు నాగభూషణం స్వామి,సంగ్రామ్ స్వామి,రాజేశ్వర్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాముల సామూహిక మహా మండల పడిపూజ నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు,గ్రామ ప్రజలు చౌరస్తా నుండి ధర్మారం గ్రామం వరకు బైక్ ర్యాలీతో వెళ్లారు . గ్రామంలో మహిళలు హారతులతో వీరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వీధుల గుండా భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించారు. హనుమాన్ సామూహిక మహా మండల దీక్ష కార్యక్రమంలో భజనలు అందరిని అలరించాయి. జుక్కల్ నియోజకవర్గంలోని హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని హనుమాన్ నామస్మరణ చేశారు.. ఈ సందర్భంగా నాగభూషణం స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని,భగవంతుని నామస్మరణతోనే అంతా శుభం జరుగుతుందని అన్నారు.



## తెలంగాణ యూనివర్సిటీ సహాయ ఆచార్యుడికి రక్తం అందజేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 (జనం సాక్షి)
తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ లోని బి.ఎడ్ కళాశాలలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడం తో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బచ్చు శ్రీధర్ కుమార్ సహకారంతో ఆయుష్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సకాలంలో అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకొని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఘనతను సాధించడం జరిగిందని అన్నారు వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే ప్రాణాలను కాపాడవచ్చునని సకాలంలో రక్తాన్ని అందజేసిన బచ్చు శ్రీధర్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి వివరాలు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

కమ్మర్పల్లి02ఏప్రిల్(జనంసాక్షి)
మండల కేంద్రంలోని హాసాకొత్తూర్ గ్రామంలో బుధవారం రోజున విజేత యువజన కళా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగ పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించరు. గెలుపొందిన విద్యార్థులకు విజేత యువజన కళా సంఘం అధ్యక్షుడు బద్దం రవి చేతుల మీదగా పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి భవిష్యరాణి,ద్వితీయ బహుమతి శాంతి తృతీయ బహుమతి శివచరణ్ నిలిచారు. ఈ సందర్భంగా విజేత యువజన కళా సంఘం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక విషయాల పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజేత యువజన కళా సంఘం సెక్రటరీ పెద్ది నవీన్,ఉట్నూరి నరేష్,వినయ్,రాజేష్ యువజన సంఘం సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

